## ఉత్తమప్రతిభా పురస్కారంతో మరింత బాధ్యత పెరిగింది: అబ్దుల్‌మాలిక్



మంత్రి చేతులు మీదుగా ప్రతిభా పురస్కారం అందుకుంటున్న అబ్దుల్ మాలిక్

కదిరి, ఆగస్టు 15 ప్రభాతవార్త

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని గురువారం సత్యసాయిజిల్లాకేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ చేతన్ చేతులు మీదుగా ఉత్తమ అకాడమిక్ మానిటరింగ్ అధికారి(ఉర్దు) ప్రతిభా పురస్కారాన్ని అబ్దుల్ మాలిక్ అందుకున్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ.. సత్యసాయి జిల్లాలో వంద ఉర్దు మీడియం పాఠశాలలలు ఉన్నాయని, అందులో 5600 మంది ఉర్దు మాధ్యంలో విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ప్రతి విద్యార్థికి విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే, ఉర్దు మాధ్యం పుస్తకాలు పంపిణీ చేయడంతో పాటు ఉర్దు పాఠశాలల బలోపేతం కోసం కృషి చేశానన్నారు. ఉన్నతాధికారులు తన సేవలను గుర్తించి ఉత్తమ ప్రతిభా పురస్కారం అందజేయడం అభినందనీయమని ఉత్తమప్రతిభా పురస్కారం రావడంతో రెట్టింపు బాధ్యతతో విధులు నిర్వర్తించి, ప్రభుత్వానికి మరింత పేరు ప్రతిష్టలు వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. మాలిక్ ఉత్తమ ప్రతిభా పురస్కారం రావడంపై ఉపాధ్యాయులు ఎంఐఎస్ కోఆర్డినేటర్లు డేటా ఎంట్రీ ఆపరేటర్లు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా 78వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

నల్లమాడ ఆగస్టు 15 ప్రభాతవార్త



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

నల్లమాడలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, జూనియర్ కళాశాల, దొన్నికోట పరిషత్‌ఉన్నత పాఠశాల, కస్తూరిబా బాలికల పాఠశాలల్లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తహశీల్దార్ రంగనాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం1947 ఆగస్టు 15 న స్వాతంత్ర్యం ఏర్పడి నేటికి 78 సంవత్సరాలు అయిందని ఈ సందర్భంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని వారు తెలిపారు. దీని వెనుక స్వాతంత్ర్య సమరయోదుల కృషి వుందన్నారు. వారు చేసిన అవిరల కృషి, సమరయోదల కృషికి నిజమైన గుర్తింపు ఇచ్చినట్లు అని వారు తెలిపారు.

## విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయండి

నల్లమాడ ఆగస్టు 15 ప్రభాతవార్త,



విద్యార్థులకు పలకలను పంపిణీచేస్తున్న దృశ్యం

విద్యార్థులలో దాగి వున్న సృజనాత్మ కతను వెలికితీసినప్పుడే వారు మేథస్సులుగా తయారవు తారని చిట్టిబాల రాజారెడ్డి పేర్కొన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా గురువారం నల్లమాడ ప్రాథమిక పాఠశాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు చిట్టిబాల రాజారెడ్డి 1నుండి 3వ తరగతి విద్యార్థులకు పలకలు,పెన్నులు, బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివే బదులు ఇష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించ్చు, అంతేకాకుండ నవ సమాజ సమాజ స్థాపన కోసం విద్యార్థులు కృషి చేస్తే ప్రగతి పథంలో ప్రయానించవచ్చన్నారు.

## ఘనంగా 78వ పంద్రాగష్టు వేడుకలు




జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపిపి రఫినాయక్

తలుపుల,ఆగష్టు15,ప్రభాతవార్త

మండల వాప్తంగా గురువారం రోజు 78వ పంద్రాగష్టు వేడకలను ఘనంగా జరుపుకొన్నారు.తహిల్దార్ కార్యాలయంలో ఆర్,ఐ శ్రీనివాసులు, మండలపరిషత్ కార్యాలయంలో యంపిపి రఫినాయక్,మేజర్ పంచాయితీ సచివాలయంలో సర్పంచ్ శ్రీలత,ఉప సర్పంచ్ డి.కె.బాబు,ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ కమిటి చైర్మన్ ఎద్దులరాముడు,జూనియర్ కాలేజి నందు ప్రిన్సిపాల్ అశోక్ కుమార్, ఓబుళరెడ్డిపల్లి జిల్లాపరిషత్ పాఠశాలలో స్కూల్‌కమిటి చైర్మన్ సుకన్య జెండా ఆవిష్కరణ చేశారు.వీటితో పాటు అన్ని ప్రభుత్వ,ప్రయివేటు పాఠశాలల్లో, అన్ని ప్రభుత్వ కార్యాలయాలల్లో ఘనంగా జెండా పండుగను జరుపుకొన్నారు.ఈ సందర్భంగా మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి పెట్టిన మహానుబావులను కొనియాడారు.ఈ సందర్భంగా ఓబుళరెడ్డిపల్లి జిల్లాపరిషత్ పాఠశాలలో స్వాతంత్ర్య సమరయోధుల వేషదారణతో చిన్నారులు చేసిన కార్యక్రమాలు అందరిని అబ్బుర పరిచాయి. 10వ తరగతిలో పోయిన పరీక్షల్లో మొదటి, ద్వితీయ,తృతీయ మార్కులు సాదించిన విధ్యార్థినీ విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సర్వర్ణలత,స్కూల్‌కమిటి చైర్మన్ సుకన్య, సర్పంచ్ సుమియా,టీడీపి యువనాయకుడు బార్గవరెడ్డి బహుమతులను అందచేశారు.

## గృహనిర్మాణ శాఖ కార్యాలయంపై ఎగరని జాతీయజెండా




నల్లమాడ ఆగస్టు 15 ప్రభాతవార్త,

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం దేశవా ృప్తంగా ప్రజలు ఘనంగా నిర్వహించారు. మండలంలో సైతం ప్రభ్వుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. అయితే మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న గృహనిర్మాణ శాఖ కార్యాలయంపై జాతీయజెండా ఎగర వేయక పోవడం గమనార్హం. ఈ కార్యాలయంలో గృహనిర్మాణ శాఖ ఇంజనీర్‌తో పాటు వర్కిన్‌స్పెక్టర్, కంప్యూటర్ ఆపరేటర్, విధులు నిర్వహిస్తు న్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రోజు పై సిబ్బంది ఒక్కరూ కూడ కార్యాలయానికి హాజరు కాకపోవడంతో కార్యాలయ తలుపులు మూతద్దాయి. ఇది చూసిన పలువురు హౌసింగ్ అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పట్టవా అంటూ చర్చించుకోవడం కనిపించింది. ఈ విషయంపై హౌసింగ్ ఏఈ సుమన్‌నాయక్‌ను వివరణ కోరేందుకు చరవాణి ద్వార సంప్రదించగా ఆయన అందుబాటులోకి రాలేదు. కాగా మండలంలో గ్రామ సచివాలయాల్లో 13మంది ఇంజనీర్ అసిస్టెంట్‌లు విధులు నిర్వహిస్తున్నారు వారైన కార్యాలయంపై జెండా ఎగరవేయవచ్చు కదా అని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

## మండల వ్యాప్తంగా మువ్వన్నెల జెండా రెపరెపలు

- త్రివర్ణ పతాకాన్ని ఎగురువేసిన వివిధ శాఖల అధిపతులు



దేశ నాయకుల వేషదారణలతో వశిష్ట విద్యార్థులు



ర్యాలి నిర్వహిస్తున్న చిన్నారులు

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 15, ప్రభాతవార్త

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు, ఉద్యోగులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు, విద్యార్థులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ తుమ్మల పర్వీన్‌భాను, వ్యవసాయ కార్యాలయంలో ఏఈఓ వెంకటేష్, తహశీల్దార్ కార్యాలయంలో రీసర్వే డీటి జాకీర్‌హుసేన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ భానుప్రకాష్, పశువైద్యశాలలో డాక్టర్ ప్రవీణ్, పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సై రమణారెడ్డి, ఓడీసి జీడీప్‌హెచ్ఎస్‌లో ఎస్ఎంసీ చైర్మెన్ శ్రీనివాసులు ఇతర పాఠశాలల్లో ఆయ ప్రధానోపాధ్యాయులు జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా వశిష్ట ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ పిట్టా శివశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్విహించిన స్వాతంత్ర వేడుకల్లో ఏంఈఓ రమణ, డైరెక్టర్ పిట్టా ఓబుళరెడ్డి, స్థానిక సర్పంచ్ తొట్లి రంగారెడ్డి పాల్గొని త్రివర్ణ పథాకం ఏగురువేశారు. రెయిన్బో పాఠశాలలో జరిగిన స్వాతంత్ర వేడుకల్లో కరసా ్రండెంట్ జయసింహారెడ్డి మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. శ్రీ విజ్ఞాన్ సిబిఎస్ఈఓ పాఠశాలలో కరస్పాండెంట్ మస్తాన్, విజ్ఞాన్ విద్యాసంస్థల్లో చైర్మెన్ మారగానికుంట్ల ఫక్రుద్దీన్, జ్ఞానసాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ కనేకంటి మోహన్‌రెడ్డి మూడు రంగుల జండా ఎగురువేశారు. మండల కేంద్రంలోని వశిష్ట, శ్రీ విజ్ఞాన్, రెయిన్‌బో, జ్ఞానసాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు, జీడీప్‌హేచ్ఎస్ విద్యార్థులు పురవీధుల గుండా వేరువేరుగా ర్యాలీ నిర్వహించారు. వివిధ దేశ నాయకుల వేషదారణలతో ఉన్న విద్యార్థులు ఈ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కొండకమర్ల సర్కిల్‌లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. దుబురువారిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు కే నాగరాజు, చంద్రమౌళి రాజు ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎస్ఎంసీ చైర్మెన్ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ మణిమాల, గ్రామస్తులు కరుణాకర్‌రెడ్డి, శివారెడ్డి, భానుకిరణ్‌రెడ్డి, మహేష్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



జెండావందనం చేస్తున్న అధికారులు

అమడగూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త

మండలంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండావందనం చేశారు. ఇందులో భాగంగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రామనాథరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండావందనం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ వెంకటరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, విఆర్‌ఒలు, విఆర్ఎలు, రెవెన్యూ సిబ్బంది, మండల ప్రజాపరిషత్ సిబ్బంది, వివిధ కళాశాలల సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన టిడిపి నాయకులు



ఎస్ఐని సన్మానిస్తున్న దృశ్యం

అమడగూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త

అమడగూరు మండల ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన వెంకటనారాయణను గురువారం మండల టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ కృష్ణమూర్తి, పార్టీ సీనియర్ నాయకులు కడపల కృష్ణారెడ్డి, టైలర్ రమణ, రాజారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, రమణారెడ్డి, చంద్రకుమార్‌రెడ్డి, రామనాయక్, నారాయణస్వామి, రామాంజులు, రమణ, శంకర్, రమేష్, రామచంద్ర, సిద్ధు, రవి, డైరీ శీన, అబ్దుల్‌రావూఫ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు



విద్యార్థికి ప్రశంసాపత్రాన్ని అందచేస్తున్న దృశ్యం

అమడగూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త

అమడగూరు మండల కేంద్రంలో అమడగూరు యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో 2023-24 విద్యా సంతవ్సరంలో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు జ్ఞాపిక, ప్రశంసా పత్రాలు, 3 వేల రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతి అందచేశారు. సుమన్‌బాబు, మల్లికార్జున, మధుసూదన్‌రెడ్డి, మంజునాథబాబు, నటేష్, డాక్టర్ సోమశేఖర్ సహకారంతో ఈ నగదు ప్రోత్సాహకం అందచేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు టైలర్ రామాంజి, అధ్యక్షులు నాగార్జున, ఉపాధ్యక్షులు సద్దాం, కార్యదర్శి అశోక్, సహాయ కార్యదర్శి సులేమాన్, కోశాధికారి శివశంకర్, ఎగ్జిక్యూటీవ్ కమిటీ సభ్యులు శివశంకర, బషీర్, రేవన్, ఫిల్లంజి, సింహ, పల్సర్ పవన్, నూరన్న, కాలేఫ్, చంద్రహాసన్, వినయ్, జీవన్, కరీముల్లా, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు - మోటర్‌సైకిల్ ఢీ

అమడగూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త

అమడగూరుకు ఒక కిలోమీటర్ సరిహద్దులోని నారాయణస్వామిమతం కూడలి వద్ద కదిరిం నుండి తనకల్లు అమడగూరు మీదుగా బాగేపల్లికి వెళ్లే ఏపిఎస్ఆర్టీసి బస్సు బెంగుళూరు నుండి తమ సొంత గ్రామం అయిన కదిరికి వెళుతున్న షేక్‌అల్లాబకాస్ (22)ను బస్సు ఢీ కొనడంతో అతను అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వా సుపత్రికి తర లించి కేసు నమోదు చేసు కుని దర్యాప్తు చేస్తు న్నట్లు పోలీ సులు తెలిపారు.



ప్రమాదం జరిగిన దృశ్యం

## అలరించిన కిడ్స్ కేవ్ ప్లే స్కూల్ విద్యార్థుల ప్రదర్శన



భరతమాత వేషదారణలో చిన్నారి

తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 15 ప్రభాతవార్త

పట్టణంలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా దేశభక్తిని చాటుతూ పది మందికి మార్గదర్శంగా వుండాలనే ఉద్దేశ్యంతో పట్టణంలోని పోలీసుస్టేషన్ సర్కిల్‌లో కిడ్స్ కేవ్ ఇంటర్‌నేషనల్ ప్రీ అండ్ ప్లే స్కూల్ విద్యార్థులు నిర్వ హించిన ప్రదర్శన అందరిని అలరించింది. ఈ సందర్భంగా ఓ చిన్నారి భరత మాత వేషదారణలో అందరిని ఆకట్టుకుంది. ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా బిజెపి నాయకులు అంకాల్‌రెడ్డి, లాయర్ ప్రతాప్‌రెడ్డి, ఆంజనేయులు, పోతుల గంగాధర్‌యాదవ్, ఎస్ఎఫ్ఐ వరుణ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు కిడ్స్ కేవ్ స్కూల్ చిన్నారులను ప్రత్యేకంగా అభినం దించారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ మాజీ అధ్యక్షులు రమేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

యల్లనూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త



జెండావందనం చేస్తున్న సర్పంచు

మండలంలోని తిరుమలాపురం గ్రామంలో సర్పంచు రామాంజులరెడ్డి ఆధ్వర్యంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచు జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండావందనం చేశారు. ఎంతో మంది త్యాగఫలితమే భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని ఈ సందర్భంగా సర్పంచు స్వాతంత్ర్య సమరయోధులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మొక్కలు పంపిణీ



మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 15 ప్రభాతవార్త

పట్టణంలోని పుట్లూరురోడ్డులో వున్న గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు గురువారం రుద్రశక్తి అర్బన్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కలు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు తప్పనిసరిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో రుద్రశక్తి అర్బన్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ కార్యవర్గసభ్యులు రమేష్‌రెడ్డి, మస్తానరెడ్డి, హరి, సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యూ వికాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

యాడికి, ఆగస్టు 15 ప్రభాతవార్త



నృత్యం చేస్తున్న విద్యార్థులు

మండలంలోని రాయలచెరువు లోని న్యూ వికాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ ఎంతో మంది స్వాతంత్ర సమరయోధుల ప్రాణత్యాగం వల్ల బ్రిటీష్ నిరంకుశ పాలనను అంతమొందించడం జరిగిందన్నారు. ఎంతో మంది ప్రాణత్యాగాలను గుర్తు పెట్టుకుని దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపే బాధ్యత మనందరిపై వుందని ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ రజిత, ఉపాధ్యాయులు అనిత, గీత, అమల, రమాదేవి, ధరణి, జాహ్నవి, యశోద, ప్రియాంక, కృష్ణవేణి, పద్మజ, వెంకటపతిరాజు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నల్లచెరువు - బెంగళూరు మెజిస్టిక్ బస్సు సౌకర్యం కల్పించండి

- ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు

నల్లచెరువు, ఆగస్టు 15, ప్రభాతవార్త:

కదిరి - నల్లచెరువు, తనకల్లు, మొలకలచెరువు మీదుగా కర్నాటకకు పోవు బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ బస్సులు గత కొన్ని రోజులుగా ఏపిఎస్ ఆర్‌టిసి అధికారులు నిలిపివేయడంతో ప్రజలు, ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నామనీ స్వతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యేకు కందికుంట వెంకటప్రసాద్‌కు వినతీపత్రం అందజేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ 15 సంవత్సరాల నుండి ఉదయం 5 గంటలకు కదిరి నుండి బయల్దేరి నల్లచెరువు మీదుగా బెంగుళూరు మెజిస్టిక్‌కు 10 గంటలకు చేరుకుంటుందని, గ్రామస్తులకు సులువుగా ఉదయమే వ్యాపారస్తులు, ఫ్యాక్టరీలలో పనిచేసే వారికి అనుగుణంగా చాలా అనుకూలంగా ఉన్న బస్సు మళ్ళీ తిరిగి వేయాలని గ్రామస్తులు మొరపెట్టుకున్నారు. పై అధికారులు గమనించి బస్సు సౌకర్యాలు కల్పించాలని ప్రజలు ఎమ్మెల్యేకు, డిపో మేనేజర్‌ను కోరారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన మాజీ సర్పంచు



యల్లనూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త

యల్లనూరు మాజీ సర్పంచు కొత్తమిద్దె ఓబులేసు మంగళగిరిలో మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల సమ్యల గురించి ఆయనతో చర్చించినట్లు తెలియవచ్చింది.

మంత్రి నారా లోకేష్‌ను కలిసిన మాజీ సర్పంచు ఓబులేసు

## విష్ణుకు దేశరత్న పురస్కార్ అవార్డు ప్రదానం



జాతీయ పురస్కారాలతో విష్ణుభగవాన్

యాడికి, ఆగస్టు 15 ప్రభాతవార్త

పోలీసు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ మరోవైపు తనకు అలవాటైన పురాతన నాణేల సేకరణలో విశేష ప్రతిభ కనబరిచినందుకు 78వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని రెండు అత్యుత్తమైన జాతీయ అవార్డులు వరించినట్లు యాడికి పోలీసుస్టేషన్ కానిస్టేబుల్ విష్ణుభగవాన్ తెలిపారు. కర్ణాటక రాష్ట్రం బెంగుళూరులో తనకు భారత సేవాపురస్కార్, దేశరత్న పురస్కార్ 2024 ఉన్నతాధికారుల చేతుల మీదుగా అందుకున్నట్లు ఆయన తెలిపారు.

## వికలాంగురాలికి వీల్‌చైర్ పంపిణీ



వీల్‌చైర్ అందచేస్తున్న బొంబాయి రమేష్‌నాయుడు

యాడికి, ఆగస్టు 15 ప్రభాతవార్త

78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో గురువారం రాఘవేంద్రకాలనీకి చెందిన నారాయణరెడ్డి కుమార్తె అంజలి అనే వికలాంగురాలికి మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు చేతుల మీదుగా వీల్‌చైర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## డిప్యూటి తహశీల్దార్‌కు ఉత్తమసేవా అవార్డు



మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న డిప్యూటి తహశీల్దార్ శ్వేత

యల్లనూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త

యల్లనూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న శ్వేత ఉత్తమ సేవా అవార్డుకు ఎంపికయ్యారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అనంతపురంలో జరిగిన వేడుకల్లో మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ చేతుల మీదుగా డిప్యూటి తహశీల్దార్ శ్వేత ఈ ఉత్తమసేవా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు స్థానిక కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది, పలువురు అభినందనలు తెలిపారు.

## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న సుంకర రమేష్



మంత్రి పయ్యావలు కేశవ్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకుంటున్న సుంకర రమేష్

అనంతపురం కల్చరల్,ఆగష్టు15, ప్రభాతవార్త

అనంతపురంలోని పెరేడ్ గ్రౌండ్ నందు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ నుండి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నందు ఉత్తమ సేవలు అందించినందుకుగాను ఎస్.ఆర్ ఎడ్యుకేషనల్ సంస్థ వ్యవస్థాపకులు సుంకర రమేష్‌కు రక్తదానంలో ఉత్తమ సేవాపురస్కారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రక్తదానంపై మా సంస్థ సేవలు గుర్తించి ఈ అవార్డు ఇచ్చినందుకు కలెక్టర్ వినోద్‌కుమార్‌కు, రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్ పర్సన్ కాపు భారతి, సెక్రటరీ మోహన క్రిష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడానికి ఈ అవార్డు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.

## చిరంజీవి జన్మదిన వారోత్సవాలు ప్రారంభం





చిరంజీవి జన్మదిన వారోత్సవాల సందర్భంగా మొక్కలు నాటుతున్న దృశ్యం

అనంతపురం కల్చరల్,ఆగష్టు15, ప్రభాతవార్త

అఖిల భారత చిరంజీవి యువత, రాష్ట్ర చిరంజీవి యువత పిలుపు మేరకు పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలలో భాగంగా రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షులు భవాని రవికుమార్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం అనంతపురం నగరంలోని పాత తహశీల్దార్ కార్యాలయం కాంపౌండ్ నందు మొక్కలు నాటే కార్యక్రమంలో నిర్వహించారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రమౌళి, రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షులు అంగడి వెంకట చలపతి, రాంచరణ్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు ఇమాం హుస్సేన్ షామీర్, మాజీ నగర చిరంజీవి ఫ్యాన్స్ అధ్యక్షుడు జె.కె.రమేష్, జిల్లా రాంచరణ్ ఫ్యాన్స్ ప్రధాన కార్యదర్శి అక్కిరాజు సాగర్, తిమ్మప్ప, ఆరిఫ్, ఖాదర్‌వలి, చరణ్, కార్తీక్, సాయి చరన్, కృష్ణ, జతిన్, బాషా, సఫ్రోజ్, తదితరులు పాల్గొన్నారు.

